ట్రాఫిక్ ఆంక్షలు.. వాహనదారుల తిప్పలు

వాహనాలను దారి మళ్లిస్తున్న పోలీసులు

పెద్దపల్లి, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ)/పెద్దపల్లి/పెద్దపల్లి కమాన్: పెద్దపల్లి సీఎం సభ వాహనదారులకు చుక్కలు చూపించింది. ట్రాఫిక్ ఆంక్షలు తిప్పలు తెచ్చిపెట్టింది. పెద్దపల్లిలో సభ సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి సభ ముగిసేదాకా రాత్రి 8 గంటల వరకు గోదావరిఖని, మంథని వైపు నుంచి వస్తున్న వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. పెద్దపల్లి మీదుగా కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే వాహనాలు, కరీంనగర్, హైదరాబాద్ నుంచి మంథని, గోదావరిఖనిల, మంచిర్యాల జిల్లాలకు వెళ్లే వాహనాలను దారి మళ్లించడంతో ప్రయాణం భారమైంది. సభ సాయంత్రం ఉన్నప్పటికీ ఉదయం నుంచే డైవర్ట్ చేయడంతో ఒక్కో మార్గంలో ప్రయాణించే ప్రయాణికులపై దాదాపుగా 30-50కిలో మీటర్ల అధిక భారంపడింది. రెండు నుంచి మూడు గంటల సమయం వృథా అయిపోయింది.

7ఎల్ ఈపీ గనిని సందర్శించిన డైరెక్టర్ (పా)

ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 4 : ఆర్జీ-2 ఏరియాలోని మూసివేసిన 7ఎల్ ఈపీ గనిని డైరెక్టర్ (పీపీఅండ్ పా) జీ. వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఇన్‌చార్జి జీఎం ఎస్ మధు సూదన్‌తో కలిసి కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ రీజియన్ కెహెచ్ఎస్ గుప్తా బుధవారం బంకర్ ప్రమాదంలో మృతి చెందిన యాక్టింగ్ మేనేజర్ సత్యనారాయణ మృతి స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించి అధికా రులకు రక్షణ సూత్రాల అమలుపై సూచనలు చేశారు. ప్రమాదం లో ఉద్యోగి మరణించడం సంస్థకు తీరని లోటుని, ఆ కుటుంబాని కి యాజమాన్యం అండగా ఉంటూ అతనికి రావలసిన అన్ని రకాలు బెనిఫిట్స్‌ను అందజేసి సూటుబల్ ఉద్యోగం ఇస్తామని తెలిపారు. ఆయన వెంట ప్రాజెక్టు అధికారి నేహ్రూ, రక్షణాధికారి సంతోష్ కుమార్, సర్వే అధికారి దేశాయి, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈవో మహేశ్

దుస్తుల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్4: మల్యాల హైస్కూల్ విద్యార్థులకు హైదరాబాద్ అక్షిత విద్యా ఫౌండేషన్ ద్వారా ఓడేటి సునిత స్పోర్ట్స్ దుస్తులను వితరణ చేయగా, ఎంఈవో మహేశ్ బుదవారం హైస్కూల్‌లో విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్ఎం దివిటి సత్యలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేడు హిందూ ధర్మ పరిరక్షణ సమితి ర్యాలీ

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 4: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని నేడు గురువారం హిందూ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సంఘీభావ బైక్‌ర్యాలీ చెపడుతున్నట్లు అ సంఘం జిల్లా అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ తెలిపారు. పట్టణం లోని కంచెరబావి హనుమాన్ దేవాలయ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న బైక్‌ర్యాలీకి మద్దతుగా అన్ని వర్గాలు ప్రజలు పాల్గొని హిందువులపై జరుగుతున్న దాడిని ఖండించాలన్నారు.

డిగ్రీకళాశాలలో ఈ బులెటిన్ ప్రారంభం

వార్తల ఈ బులెటిన్‌ను ప్రారంభిస్తున్న హైదరాబా కమిషనరేట్ జాయింట్ డైరెక్టర్లు

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 4: పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వలలో గల ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బుధవారం కామర్స్ విభాగం తయారు చేసిన వ్యాపార వార్తల ఈ బులెటిన్‌ను కళాశాల హైదరాబాద్ కమిషనరేట్ జాయింట్ డైరెక్టర్లు రాజేందర్ సింగ్, యాదగిరి ప్రారంభించారు. దీని వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ సెక్రెటరీ శ్రీరాం వెంకటేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మిన రస్యయ్య, కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ నారాయణ, సురేందర్‌రెడ్డి లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

నయ వంచన పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మంథని, డిసెంబర్ 4: కాంగ్రెస్ ప్రభుత్వం నయ వంచన పాలన కొనసాగిస్తున్న యావత్ తెలంగాణను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజోధుల శివకుమార్, బీఆర్ఎస్‌వీ శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి, బీఆర్ఎస్‌వీ గురుకుల బడి బాట జిల్లా ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్ విమర్శించారు. మంథని లోని రాజగృహలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలో అనుమతి ఇచ్చిన అభివృద్ధి పనులకే సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తున్నారు తప్ప కొత్తగా చేసింది ఏమి లేదన్నారు. యువ వికాసం పేరుతో 9వేల మంది ఉద్యోగులకు నియామక పత్రాలను ఇవ్వడానికి భారీ సభను ఏర్పాటు చేసి కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. నయ వంచనతో పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకులాల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నదన్నారు. గురుకులాల్లో చదివే 70 నుంచి 80 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో చని పోయారు అంటే ఏ విధంగా గురుకులాలను నిర్వహిస్తున్నారో అర్థమవుతుందన్నారు. గురుకులాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం తెలియదు కానీ యువ వికాసం కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు కొండా రవీందర్, పూదరి సాగర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: పోలీసుల అదుపులో ఉన్న నాయకులు

ధర్మారం: పోలీసుల అదుపులో ఉన్న నాయకులు

రాష్ట్రంలో నిరంకుశ పాలన

- హామీలు నెరవేర్చాలనీ ప్రశ్నిస్తే అరెస్టులా?
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి ధ్వజం
- సీఎం పర్యటన నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నాయకుల నిర్బంధం

గోదావరిఖని : నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని : పోలీసుల అదుపులో ఉన్న నాయకులు

గోదావరిఖని, డిసెంబర్ 4: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవెర్చాలని ప్రశ్నిస్తే అరెస్టులు ఏమిటనీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం గోదావరిఖని ప్రధానచౌరస్తా టీబీజీకేఎస్ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ ప్రజావంచనకు నిరసనగా చేపట్టిన దీక్షను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారన్నారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరే దాకా ప్రజల కోసం పోరాడుతామన్నారు.

దీక్షను కొనసాగించిన బీఆర్ఎస్ శ్రేణులు

కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొన్న హామీలను అమలు చేయాలని శాంతియుతంగా, ప్రభుత్వ ప్రజావంచనకు నిరసనగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు చెపట్టిన దీక్షను పాలకులు పోలీసులతో భగ్నంకు ప్రయత్నించి మాజీ ఎమ్మెల్యే చందర్‌ను అరెస్ట్ చేసినప్పటికి బీఆర్ఎస్ శ్రేణులు దీక్షను కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావంచనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పొద్దంత దీక్షను చెపట్టారు. దీక్షలో బీఆర్ఎస్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, పిల్లి రమేశ్, జడ్సన్, సట్టు శ్రీనివాస్, దాసరి ఆనంద్, కొడి రామకృష్ణ, సారయ్య, జిట్టవేన ప్రశాంత్ కుమార్, ఆవునూరి వెంకటేశ్, ఓదెలు, తదితరులు ఉన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం..

మంథని, డిసెంబర్ 4: పెద్దపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్‌తో పాటు ఇతర నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ నాయకుడు తగరం శంకర్ లాల్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, సీపీఐ, సీపీఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

మంథని, డిసెంబర్ 4: మంథనితో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులను, తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలను పోలీసులు బుధవారం తెల్లవారు జామున ముందస్తు అరెస్టు చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ సభ జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం నాయకులతో పాటు తాజా మాజీ ప్రజాప్రతినిధులను అరెస్టు చేశారు. బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఎగోలపు శంకర్‌గౌడ్, పెగడ శ్రీనివాస్, కనవేన శ్రీనివాస్‌యాదవ్, ఎరుకల రవి, కారెంగుల సుధాకర్, రోడ్డ కుమార్, బూడిద గణేష్, అర్ల సందీప్‌లతో పాటు తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 4: యువ వికాసం పేరిట బుదవారం పెద్దపల్లిలో నిర్వహించిన సభకు సీఎం రాగా, అర్ధరాత్రి నుంచే గంటలకు ప్రజా సంఘాల నాయకులను ఇక్కడ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావన్‌లు ప్రశ్నించారు. బుధవారం సీఏం రేవంత్‌రెడ్డి పెద్దపల్లి పర్యటనలో భాగంగా బీఆర్ఎస్, బీజేపీ,ఏబీవీపీ,సీపీఐ, కేవీపీఎస్, విశ్వహిందూ పరిషత్ నాయకులను ముందస్తుగా అర్ధరాత్రి 2గంటల నుండి పోలీసులు అరెస్టుల పర్వం మొదలైందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావన్ మాట్లాడారు. అరెస్టు చేసిన నాయకులను బసంత్‌నగర్, పెద్దపల్లి పోలీస్‌స్టేషన్స్‌కు తరలించడం దుర్మార్గామైన విషమన్నారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ కౌన్సిలర్ లైశెట్టి భిక్షపతి, పెంచాల శ్రీధర్, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి దాడి సంతోశ్, వెల్పుల రమేశ్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావన్, ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అశోక్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నాయకుడు అజయ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కన్వీనర్ సాయి, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కనకం గణేశ్‌మహారాజ్, సతీశ్ ఉన్నారు.

రామగిరిలో..

రామగిరి, డిసెంబర్ 4 : మండలానికి చెందిన బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచ్‌లు, నాయకులు, బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశాఅఅఅఅరు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పాశం ఓదెలు, మైదం కుమార్, మ్యాదరవేన కుమార్ యాదవ్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కొండవేన సుధాకర్, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి బర్ల కుమార్ నాయకులు మేడగోని రాజయ్య, బడికెల శ్రీనివాస్,గద్దల శంకర్, బీజేపీ నాయకులు మూల్మూరి శ్రీనివాస్ ఇజ్జగిరి సాకేత్, తోట్ల రాజు,కోండు లక్ష్మణ్ ఉన్నారు

ముత్తారంలో.

ముత్తారం, డిసెంబర్ 4: సీఎం పర్యటన నేపథ్యంలో మండలంలోని పలువురు నాయకులు పోలీసులు అదపులోకి తీసుకున్నారు. వీరిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నూనె కుమార్ , అలువోజు రవీందర్ , గాజుల శ్రీనువాస్ , ఊట్ల శ్రీనివాస్ , రామగళ్ల మహేందర్ , బీజేపీ నాయకులు బిరుదు గట్టయ్య, బీజేపీ ప్రధాన కార్యదర్శి పెయ్యల కుమార్ పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టులు చేస్తారా?

జూలపల్లి, డిసెంబర్ 4 : ప్రజల పక్షాన ముఖ్యమంత్రి పనితీరు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయిస్తారా అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ధ్వజమెత్తారు. పెద్దపల్లి జిల్లాలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ, ఏబీవీపీ నాయకులను ఇన్‌చార్జి ఎస్ఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. ఇక్కడ పార్టీ ఎలిగేడు మండలాధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పొలగాని సతీశ్, కన్నం రమేశ్, చొప్పరి శేఖర్, పూరెల్ల గంగయ్య, లక్కాకుల శ్రీనివాస్, నారగోని శంకరయ్య, ర్యాకం భాస్కర్, మెండె ఓదెలు, కొత్త శ్రీధర్, తొంటి రాజేశం, రేశవేని మల్లేశం, తొగరు శ్రీనివాస్, మద్దెల నరేశ్, గుండు సాగర్, సిలివేరు మహేశ్, బీజేపీ నాయకులు కంకణాల జ్యోతిబసు, మామిడిపెల్లి చంద్రశేఖర్, ఓమేశ్, బీఎస్పీ నేత మామిడిపెల్లి కాంతయ్య పాల్గొన్నారు.

అఖిల పక్ష నాయకుల అరెస్ట్

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్04: కాల్వశ్రీరాంపూర్ లో బీఆర్ఎస్, బీజేపి నాయకులను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్ కు తరలించారు. అరెస్టయిన వారిలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, బీజేపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, నాయకులు రాగుల రాజ్‌కుమార్, కూకట్ల నవీన్, సురేశ్ లు ఉన్నారు.

ఎలిగేడు మండలంలో..

ఎలిగేడు, డిసెంబర్ 4 : బీఆర్ఎస్ మండల కమిటీ నాయకులు, కార్యకర్తలను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకుని జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పెద్దపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి 'యువ వికాసం' బహిరంగ సభకు హాజరవుతున్న క్రమంలో ఇన్‌చార్జి ఎస్ఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతిమోహన్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, న్యాతరి పోశాలు, కాంపెల్లి బాపయ్య, న్యాతరి లక్ష్మన్, గోస్కె తిరుపతి అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌లు

జ్యోతినగర్, డిసెంబర్ 4: రామగుండం, ఎన్టీపీసీ పోలీస్టేషన్‌ల పరిధిలోని బీఆర్ఎస్ నేతలను ఇంటి నుంచి పోలీసులు ఆదుపులోకి తీసుకోని అరెస్ట్ చేసి పోలీస్టేషన్‌లో నిర్భందించారు. ఎన్టీపీసీ పోలీస్టేషన్‌లో కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, బీఆర్ఎస్ నాయకులు ఈదునూరి శ్రీకాంత్, బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్, నాయకులు మిట్టపల్లి సతీశ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. రామగుండం పోలీస్టేషన్‌లో ఒకటో డివిజన్ కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సమ్మెట తిరుపతిని పోలీసులు అరెస్ట్ చేశారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు

ధర్మారం, డిసెంబర్ 4: సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపల్లి జిల్లా జిల్లా కేంద్రంలో పర్యటించిన నేపథ్యంలో ధర్మారం మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకుల ను బుధవారం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. బీఆర్ఎఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, పార్టీ నాయకులు ఎండీ. ఆజాంబాబా, దేవి వంశీకృష్ణ, ఆవుల వేణు, గంధం తిరుపతి, చిదుగు సంపత్‌లను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. వ్యక్తిగత పూచీకత్తు కింద వదిలిపెట్టారు.

ఓదెల, డిసెంబర్ 4: ఓదెల లో బీఆర్ఎస్, బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్ కు తరలించారు. యువగళం పేరుతో నియామక పత్రాలు ఇస్తూ యువతను మోసం చేయడానికి పెద్దపల్లి కి వస్తున్నారా అని ప్రశ్నించారు. అరెస్టయిన వారిలో, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు మేడగోని శ్రీకాంత్‌గౌడ్, కనికిరెడ్డి సతీశ్, శనిగరపు రమేశ్, కారెంగుల శ్రీనివాస్, రూపురెడ్డి ఆదిరెడ్డి, అనిల్‌రావు, వీరస్వామి, మేడుదుల రాజు లు ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 4: సీఎం సభ సందర్భంగా మండలంలోని బీఆర్ఎస్వీ, బీజేపీ, ఏఐఎస్ఎఫ్, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలను అర్ధరాత్రిపూట ఇండ్లనుంచి తీసుకెళ్లి ఆయా ప్రాంతాల్లోని ఠాణాలకు తరలించారు.

పెద్దపల్లి టౌన్ : పోలీసుల అదుపులో ఉన్న నాయకులు

అంతర్గాం : పోలీసుల అదుపులో ఉన్న నాయకులు

మీటింగ్‌కు రాకుంటే రూ. 500 కట్టాలె..

కోల్‌సిటీ, డిసెంబర్ 4: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవాం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు తప్పకుండా రావాలనీ, లేదంటే గ్రూపులో రూ.500లు జరిమానా కట్టాలంటూ మహిళా సభ్యులకు స్వశక్తి గ్రూపుల లీడర్లు హెచ్చరించినట్లు సమాచారం. సభకు రాకుంటే రాబోయే రోజుల్లో లోన్లు కూడా రావంటూ భయాందోళనకు గురి చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. నాలుగు రోజుల క్రితమే కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఆర్‌పీలకు మెసేజ్‌లు వచ్చాయని సమాచారం. ప్రతి ఒక్క ఆర్పీ తమ పరిధిలోని వంద మంది మహిళలు సీఎం సభకు తీసుకు రావాలంటూ ఆదేశించినట్లు సమాచారం. అలాగే స్వశక్తి గ్రూపుల లీడర్లకు సైతం కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి సూచనలు రావడంతో గ్రూపు లీడర్లు చేసేదేమి లేక సభ్యులకు తప్పకుండా రావాలంటూ షరతులు విధించినట్లు తెలిసింది. దీంతో గత్యంతరం లేక అనేక మంది మహిళలు అపసోపాలు పడుతూ సీఎం సభకు వెళ్లాల్సి వచ్చిందని, సాయంత్రం వరకు కూడా ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సమస్యలకు దారితీసినట్లు చర్చించుకుంటున్నారు.

బస్సులు లేక బడి బంద్...

అంతర్గాం, డిసెంబర్ 4: పాఠశాలకు సమయానికి విద్యార్థులను తీసుకు వెళ్లాల్సిన బస్సులను పెద్దపల్లిలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు తరలించడంతో ఒకరోజు బడి బంద్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతర్గాం మండలం లింగాపూర్‌లోని మోడల్ స్కూల్ విద్యార్థులు బుధవారం బస్సులు రాక గంటల తరబడి వేచి చూసి ఇంటికి తిరుగుముఖం పట్టారు. కనీసం పాఠశాల యాజమాన్యం ఒకరోజు ముందస్తుగా బస్సులు రావని సమాచారం ఇస్తే తామే సొంత వాహనాలపై పిల్లలను బడికి తీసుకవచ్చే వాళ్లమని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించారు. ఒకరోజు విద్యా ప్రమాణాలు నష్టపోయిన పిల్లలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గోదావరిఖని నలుమూలల నుంచి బుధవారం ఎంతోమంది విద్యార్థులు బస్సులు రాక ఎదురుచూసి తిరిగి ఇంటికి వెళ్లారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫోన్ ద్వారా హెచ్చరించినట్లు తెలిసింది.

నన్నెందుకు నిర్బంధించారు...?

రాణాలో కార్పొరేటర్ సుమలత

కోల్‌సిటీ, డిసెంబర్ 4: ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుం డా తటస్థంగా ఉన్న నన్నెందుకు నిర్బంధించారు.. ఒక మహిళా ప్రజాప్రతినిధికి ఇచ్చే గౌరవం ఇదేనా..? అర్ధరాత్రి దాటాక అనుమతి లేకుండా బలవంతంగా ఇంట్లోకి రావడమే గాకుండా నిద్రలో ఉన్న నన్ను అకారణంగా నిర్బంధించి పోలీస్ వాహనంలో స్టేషన్‌కు తీసుకవచ్చి రోజంతా ఉంచడంపై పోలీస్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి అంటూ రామగుండం నగర పాలక సంస్థ 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ప్రజాప్రతినిధి అని కూడా గౌరవం ఇవ్వకుండా నిర్బంధించడంపై తాను మహి ళా కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పిల్లలు, భర్త, ఇంటిని వదిలి ఒక మహిళ రోజంతా స్టేషన్‌లో ఎలా ఉంటుందో అని అర్థం చేసుకోలేదన్నారు.

రైల్వే గుర్తింపు ఎన్నికల్లో 315ఓట్ల పోలింగ్

జ్యోతినగర్(రామగుండం), డిసెంబర్ 4: దేశవ్యాప్తంగా బుధవారం ప్రారంమైంది. రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికల్లో మొదటి రోజు దక్షణ మధ్య రైల్వే రామగుండం రైల్వేస్టేషన్‌లోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 712 ఓట్లకు గాను 315మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు 45శాతం పోలింగ్ నమోదైంది. గురు, శుక్రవారాల్లో కూడా పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికలకు హైదరాబాద్ రైల్వేస్టేషన్ డైరెక్టర్ ఎ రాజేంద్రబాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్ (డీఎంఆర్‌కేఎస్), ఇండియన్ రైల్వే మజ్దూర్ యూనియన్ (ఐఆర్ఎంయూ), రేల్ మజ్దూర్ యూనియన్(ఆర్ఎంయూ), సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్(ఎస్‌సీఆర్ఈఎస్), సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్(ఎస్‌సీఆర్ఎంయూ)లు పోటీలో ఉన్నాయి.

విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

అంతర్గాం, డిసెంబర్ 4: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో 27.ఎల్ పంప్ హౌస్ కోసం నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్ బుధవారం ప్రారంభించారు. కేవలం 9 రోజుల వ్యవధిలోనే ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మంథని డీఈ ప్రభాకర్, ప్రొటెక్షన్ డీఈ బాలయ్య, కన్‌స్ట్రక్షన్ డీఈ రాంచందర్ రావు, రామగుండం ఏడీఈ రమేష్, శ్రీనివాస్, సివిల్ ఏడీఈ అనూప్, అంతర్గాం ఏఈ శంకర్, విద్యుత్ శాఖ సిబ్బంది తెలిపారు. నిర్మాణంకు కృషి చేసిన సిబ్బందిని అభినందించారు.

గిరిజన గురుకులంలో ఫ్రెషర్స్ డే

డిప్యూటీ సెక్రెటరీ డీఎస్ వెంకన్నను సన్మానిస్తున్న అధ్యాపకులు

మంథని, డిసెంబర్ 4: స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గిరిజన సంక్షేమ గురుకుల డిప్యూటీ సెక్రెటరీ డీఎస్ వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆలరించాయి. ఆనంతరం డిప్యూటీ సెక్రెటరీ వెంకన్నను కళాశాల అధ్యాపక బృందం శాలువాలతో ఘనంగా సన్మానించా రు. కార్యక్రమంలో ప్రిన్స